United International Journal of Multidisciplinary Research
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

# "తత్వశాస్త్రం మరియు మతంలో భారతీయ జ్ఞాన వ్యవస్థ"

## (Indian Knowledge System in Philosophy and Religion)

-డా. దార్లపూడి శివరామకృష్ణ
తెలుగు లెక్చరర్,
ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల పాతపట్నం శ్రీకాకుళం జిల్లా – 8374131985

**భారతీయ జ్ఞాన వ్యవస్థ - పరిచయం**

భారతదేశం ప్రపంచ నాగరికతలలో అత్యంత పురాతనమైన జ్ఞాన సంప్రదాయాలను కలిగిన దేశం. ఈ దేశంలో పుట్టిన జ్ఞాన పరంపరను సమగ్రంగా "భారతీయ జ్ఞాన వ్యవస్థ" (Indian Knoledge System IKS) అని పిలుస్తారు. భారతీయ జ్ఞానం అనగా కేవలం గ్రంథజ్ఞానం మాత్రమే కాదు; జీవితం, మానవ సంబంధాలు, నైతిక విలువలు, ధర్మబద్ధమైన జీవన విధానం, ఆధ్యాత్మిక అన్వేషణ తత్వ విచారణ - ఇవన్నీ కలసిన ఒక సమగ్ర జీవన దృక్పథం. భారతీయ జ్ఞాన వ్యవస్థ ప్రత్యేకత ఏమిటంటే ఇది మతం, శాస్త్రం, కళలు, వైద్యం, యోగా, ధ్యానం వంటి అనేక రంగాలను ఒకే సమగ్ర జీవన తత్వంగా చూడటం. పాశ్చాత్య తత్వశాస్త్రంలో జ్ఞానం ప్రధానంగా మేధస్సు ఆధారంగా ఉంటే, భారతీయ తత్వంలో జ్ఞానం అనుభవం ఆధారంగా ఉంటుంది. అందువల్ల భారతీయ జ్ఞాన వ్యవస్థ "జ్ఞానాన్ని జీవితం ద్వారా తెలుసుకోవటం" అనే లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళుతుంది.

భారతీయ తత్వశాస్త్రం యొక్క ప్రధాన ప్రశ్నలు ఇవి:

నేను ఎవరు? (ఆత్మ విచారణ)

ఈ ప్రపంచం ఏమిటి?

జీవితం యొక్క లక్ష్యం ఏమిటి?

మోక్షం అంటే ఏమిటి?

ధర్మం అంటే ఏమిటి?

ఈ ప్రశ్నల చుట్టూ భారతీయ తత్వ సంప్రదాయం వికసించింది. ఇక్కడ జ్ఞానం అంటే కేవలం సమాచార సంపాదన కాదు. జ్ఞానం అంటే "ఆత్మసాక్షాత్కారం" - స్వరూపాన్ని తెలుసుకోవటం.

ఉపనిషత్తులు "ఆత్మ జ్ఞానమే పరమ జ్ఞానం" అని చెబుతాయి. "తత్ త్వం అసి" (నీవే అది) అనే మహావాక్యం ద్వారా మనిషి తనలోనే బ్రహ్మాన్ని దర్శించగలడని చెప్పబడింది.

United International Journal of Multidisciplinary Research
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

**వేదాలు – భారతీయ జ్ఞాన వ్యవస్థకు మూలాధారం**

భారతీయ జ్ఞాన పరంపరలో వేదాలు ప్రాథమిక ఆధార గ్రంథాలు. నాలుగు వేదాలు :

1.ఋగ్వేదం

2. యజుర్వేదం

3. సామవేదం

4. అథర్వణవేదం

వేదాలు కేవలం మంత్ర గ్రంథాలు మాత్రమే కాక, జీవితం, ప్రకృతి, దేవత భావన, యజ్ఞ సంప్రదాయం, ధర్మ జీవన విధానం వంటి అనేక అంశాలను వివరిస్తాయి.

వేదాలలో ఉన్న "ఋతం" అనే భావన ప్రపంచ నియమాన్ని సూచిస్తుంది. విశ్వం ఒక ధర్మబద్ధమైన క్రమంలో నడుస్తోంది అనే భావన భారతీయ మాటతత్వానికి మూలం.

ఉపనిషత్తులు – తత్వశాస్త్ర వికాసం

ఉపనిషత్తులు భారతీయ తత్వశాస్త్రనికి హృదయభాగం. ఇవి వేదాంతనికి మూలగ్రంథాలు.

ఉపనిషత్తులు ముఖ్యంగా మూడు విషయాలను ప్రతిపాదిస్తాయి:

1. ఆత్మ యొక్క శాశ్వతత్వం

2. బ్రహ్మ యొక్క పరమ సత్యత్వం

3. మోక్షం అనేది అజ్ఞానం తొలగిన స్థితి

భారతీయ తత్వం ప్రకారం జీవితం యొక్క పరమ లక్ష్యం మోక్షం.

భారతీయ సంప్రదాయంలో "మతం" అనే పదం కన్నా "ధర్మం" అనే భావన ఎక్కువ విస్తృతమైనది.

**ధర్మం అంటే** : నైతిక బాధ్యత, సామాజిక నియమం, ఆధ్యాత్మిక మార్గం, జీవన ధోరణి. హిందూ మతం, బౌద్ధం, జైనం, సిక్కు మతం వంటి భారతీయ మతాలన్నింటిలో ధర్మమే కేంద్ర భావన.

భగవద్గీత - తత్వం మరియు మత సమన్వయం

భగవద్గీత భారతీయ జ్ఞాన వ్యవస్థలో అత్యంత ప్రభావవంతమైన గ్రంథం. ఇది తత్వశాస్త్రాన్ని ఆచరణాత్మక జీవితానికి అన్వయించింది.

గీతలో మూడు ప్రధాన మార్గాలు: కర్మయోగం, భక్తియోగం, జ్ఞానయోగం

గీత సందేశం : "కర్తవ్యాన్ని ఫలాపేక్ష లేకుండా చేయడం ధర్మం"

ఇది మతాన్ని కేవలం ఆచారంగా కాక, జీవన తత్వంగా మార్చింది.

భారతీయ తత్వశాస్త్రం ఆరు ప్రధాన ఆస్తిక దర్శనాలను అంగీకరిస్తుంది:

1. న్యాయ దర్శనం,
2. వైశేషిక దర్శనం
3. సాంఖ్య దర్శనం
4. యోగ దర్శనం
5. పూర్వ దర్శనం
6. వేదాంత దర్శనం

ఈ దర్శనాలు జ్ఞానానికి తర్కబద్ధమైన పద్ధతిని ఇచ్చాయి.

ఉదాహరణకు న్యాయ దర్శనం తర్కశాస్త్రాన్ని అభివృద్ధి చేసింది. యోగ దర్శనం మానసిక నియంత్రణకు మార్గం చూపింది. వేదాంతం ఆత్మ బ్రహ్మ ఐక్యతను ప్రతిపాదించింది.

**జ్ఞానన సాధన పద్ధతులు – ప్రమాణ సిద్ధాంతం**

భారతీయ తత్వంలో జ్ఞానం పొందే మార్గాలను "ప్రమాణాలు" అంటారు: ప్రత్యక్షం, అనుమానం, ఉపమానం, శబ్దం ఇవి epistemologyకి సమానమైన భావనలు.

భారతీయ తత్వం జ్ఞానాన్ని తరకంతోపాటు అనుభవంతో కూడి చూడటం ప్రత్యేకత. భారతీయ మాతత్వంలో యోగా కేవలం శారీరక వ్యాయామం కాదు. అది ఆత్మశుద్ధికి సాధనం.

పతంజలి యోగసూత్రాలు అష్టాంగయోగాన్ని ప్రతిపాదించాయి:

యమ, నియమ, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ, ధ్యానం, సమాధి

ఇవి మతాన్ని అంతర్గత అనుభూతిగా మార్చాయి.

భారతీయ జ్ఞాన వ్యవస్థ - ఆధునిక ప్రాసంగికత

ఈరోజు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలు:

మానసిక ఒత్తిడి

వినియోగవాదం

పర్యావరణ సంక్షోభం

విలువల పతనం

ఈ సందర్భంలో భారతీయ జ్ఞాన వ్యవస్థ :

సమత

ధర్మ జీవనం

సహజ సహజీవనం

అంతర్ముఖత

వంటి విలువలు అందిస్తుంది.

అందువల్ల సంప్రదాయాన్ని ఆధునిక విలువలతో సమన్వయం చేయాల్సిన అవసరం ఉంది.

భారతీయ జ్ఞాన వ్యవస్థ అనేది తత్వం మరియు మతాన్ని విడదీయకుండా జీవితం యొక్క సమగ్ర లక్ష్యంగా చూస్తుంది. ఇది కేవలం ఆధ్యాత్మికత కాదు; మానవ జీవన విధానానికి ఒక మార్గదర్శకం.

వేదాలు, ఉపనిషత్తులు, గీత, దర్శనాలు, బౌద్ధ- జైన తత్వాలు అన్నీ కలిసి భారతీయ జ్ఞాన పరంపరను ప్రపంచానికి విశిష్టమైన సంపత్తిగా అందించాయి.

ఈ జ్ఞాన సంప్రదాయాన్ని ఆధునిక విద్యలో, నైతికతలో, జీవన శైలిలో సమన్వయపరిస్తే భారతదేశం మాత్రమే కాదు, ప్రపంచం కూడా దీని ద్వారా ప్రయోజనం పొందగలదు.

**ఆధార గ్రంథాలు:**

1. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ Indian Philosophy (Vol 1 & 2) -

2. ఉపనిషత్తులు - తెలుగు అనువాద సంపుటి గీతా ప్రెస్ గోరఖ్ పూర్

3. జైన తత్వ పరిచయం - Tattvartha Sutra - నేషనల్ ప్రెస్ న్యూ ఢిల్లీ

4. గాంధీ – My Experiments with Truth (ధర్మ- నైతికత కోణం) జెకో ప్రచార్ – ఢిల్లీ.